వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 13 మే 2025

## ప్రజల కష్టాలు వింటూ.... వినతులు స్వీకరిస్తూ

### కలెక్టర్ కార్యాలయంలో అర్జీలు స్వీకరించిన మంత్రి

రాయచోటి అర్బన్, మే 12: ప్రభాతవార్త



మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజల కష్టాలు వింటూ వినతులు స్వీకరిస్తూ ముందుకు వెళుతున్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో మంత్రివర్యుల సమావేశం పూర్తయిన తర్వాత జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల అర్జులను మంత్రి స్వీకరించారు. ఈ సందర్భంగా బాధితులు సమర్పించిన ఆర్జీలను మంత్రి ఓపికగా విని వాటి పరిష్కారానికి వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది. దీంతో ప్రజలు మంత్రివర్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఆధారాలతో కూడిన సమస్యలను విన్నవించండి

మదనపల్లి మే 12 ప్రభాతవార్త



ప్రజలు ఆధారాలతో కూడిన సమస్యలను పిజి ఆర్ఎస్ లో విన్నవించాలని సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ కోరారు. సోమవారం సబ్ కలెక్టరేట్లో జరిగిన పీజీఆర్ఎస్ లో ప్రజలు పలు సమస్యలను సబ్ కలెక్టర్కు విన్నవించారు. ముఖ్యంగా భూ సమస్యలపై ఎక్కువగా విన్నవించారు. రోడ్లు పట్టాదార్ పాస్ పుస్తకాలు సంక్షేమ పథకాలు ప్రజలు విన్నవించుకోవడం జరిగింది. అనంతరం సబ్ కలెక్టర్ మాట్లాడుతూ పి జి ఆర్ఎస్ లో వచ్చిన అర్జీలు సమస్యను బట్టి ఆయా శాఖల అధికారుల ద్వారా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రజలు డివిజన్ కార్యాలయానికి రాకుండా ఆయా మండల కార్యాలయాల్లోని తాసిల్దార్లకు సమస్యలను విన్నవించుకోవచ్చు అన్నారు . ప్రతి సోమవారం జరిగే పిజిఆర్ఎస్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# అభయారణ్యంలో అసాంఘిక కార్యకలాపాలు

**రేవ్ పార్టీల తరహాలో విందులు, వినోదాలు**

**తలకోన బేస్ క్యాంపులో అర్ధరాత్రి అధికారుల దాడులు**

**అదుపులో పదిమంది యువకులు**

**నలుగురిపై కేసు నమోదు**

**జిల్లా అటవీధికారి జగన్నాథ్ సింగ్.ఆర్**

యువత ఎంజాయ్ కోసం ఇప్పుడు అడవుల వైపు పరుగులు పెడుతున్నారు. విందులు, వినోదాలతో అడవులను హోరెత్తిస్తున్నారు. అర్ధరాత్రి రేవ్ పార్టీల తరహాలో మద్యంతో చిందులు వేస్తున్నారు. దట్టమైన కీకారణ్యంలో అర్ధరాత్రి వేళ అలజడి రేపుతున్నారు. విద్యార్థులు కూడా అమ్మాయిలతో కలిసి అడవుల్లో రాత్రి వేల టెంట్లు వేసి మరి మకాం వేస్తున్నారు. వందల అడుగుల ఎత్తులో ఉన్న తలకోన బేస్ క్యాంపు లోనే పార్టీ నిర్వహించారంటే ఏ స్థాయిలో ఈవెంట్ మేనేజ్మెంట్ ఏర్పాట్లు చేశారో అర్థం చేసుకోవచ్చు. పక్కా సమాచారంతో అన్నమయ్య జిల్లా అటవీ అధికారి జగన్నాథ్ సింగ్.ఆర్ సిబ్బందితో కలిసి అర్ధరాత్రి వేళ దాడులు నిర్వహించారు. అడవిలో పార్టీ చేసుకుంటున్నా పదిమంది యువతతో పాటు, ఇద్దరమ్మాయిలను అదుపులోకి తీసుకున్నారు. నలుగురిపై కేసు కూడా నమోదు చేసినట్లు విలేకరుల సమావేశంలో జిల్లా అటవీధికారి వెల్లడించారు.

రాజంపేట అర్బన్, మే12 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా పరిధిలోని రైల్వేకోడూరు తలకోన అటవీ ప్రాంతాల్లో జలపాతాలు ఉన్నాయి, దట్టమైన అడవుల్లో పచ్చని వాతావరణంలో ట్రెక్కింగ్ కూడా అవకాశాలు ఉన్నాయి. దీంతో యూత్ ను ఆకర్షించేందుకు కొందరు ఫేస్బుక్ , ఇన్స్టా,వాట్సప్ గ్రూపులను క్రియేట్ చేశారు. ఒక్కో విద్యార్థి, సాఫ్ట్వేర్ ఇంజనీర్ల నుంచి 1000 నుంచి 5000 వసూలు చేస్తున్నారు. ఫారెస్ట్ అందాలను అద్భుతంగా చిత్రీకరించి ,వాటిని గ్రూపులో క్రియేట్ చేసి ,ఎక్కడ పార్టీలు నిర్వహిస్తారు, ఎక్కడ టెంట్లు వేసి రాత్రివేళ ఎంజాయ్ చేయవచ్చు పోస్ట్ చేస్తున్నారు. వీటికి ఆకర్షితులైన యువత తప్పుదోవ పడుతోంది. నిషేధిత అభయారణ్యం లోకి వెళ్లకూడదనే విషయం కూడా తెలుసు కోకుండా వెళ్లడం ప్రారంభించారు. ఈ విషయం అటవీ అధికారులకు పక్క సమాచారం అందింది. ఇటీవలే రైల్వేకోడ రేంజ్ లో అడవుల్లో టెంట్లు వేసి పార్టీ చేసుకుంటున వారిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అంత విద్యార్థులు కావడంతో మొదటి తప్పుగా భావించి వదిలేశారు. ఈ ఈవెంట్ ఆర్గనైజ్ చేసిన వ్యక్తిని కూడా మొదటిసారి అని వదిలేశారు. మరోసారి ఇలాంటి అసాంఘిక కార్యకలా కార్యకలాపాల జోలికి వెళ్ళవద్దని వారిని కూడా ఇచ్చారు అయితే అదే ఈవెంట్ ఆర్గనైజర్ తలకోనలోకూడా ఆర్గనైజ్ చేయడంతో కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అటవీ అధికారి జగన్నాథ్ సింగ్



అదుపులోకి విద్యార్థులు

నిందితుల నుంచి మొబైల్ ఫోన్లు మద్యం స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అన్ని అనుమతులతోనే పార్టీలు ఏర్పాటు చేస్తున్నట్లు యువతను నమ్మబలుకు తున్నారని తెలిపారు. దీంతో తెలియక బెంగుళూరు, హైదరాబాద్ ,తదితర కార్పొరేట్ సిటీల నుంచి కూడా అడవుల్లోకి అక్రమంగా యువత ప్రవేశిస్తున్నట్లు తెలిపారు. ఎర్రచందనం సెన్సిటివ్ జోన్ ,వన్యమృగాలు తిరిగే చోట అడవుల్లోకి ప్రవేశం ఏమాత్రం లేదని స్పష్టం చేశారు. నిందితుల మొబైల్స్ ను పరిశీలించిన తర్వాత నాలుగు గ్రూపులు కనుగొన్నట్టు తెలిపారు. ఈ గ్రూపులపై నిఘా వేసివిచారణ జరుగుతున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు అడవుల్లో జరిగిన పార్టీలలో డ్రగ్స్ కూడా వినియోగించారా లేదా అనే విషయమే విచారణ జరుపుతున్నట్లు కూడా డీఎఫ్ఓ చెప్పారు.

ఇకనైనా యువత విద్యార్థులు వేసవి సెలవులు కదా అని అడవుల్లోకి పొరపాటున కూడా వెళ్ళవద్దని పెద్ద ఎత్తున ఏనుగుల గుంపులు కూడా ఉన్నాయని హెచ్చరించారు. అడవులలోకి వెళ్లి నిప్పు పెట్టడం వల్ల అడవులు కాలిపోయి పెద్ద నష్టం జరుగుతుందని హెచ్చరించారు. తమిళనాడులోని తేనీ జిల్లాలో ఇదేవిధంగా అడవుల్లోకి కొందరు యువత వెళ్లి మంటలు లేచి ఆ మంటలో ఏడు మంది దుర్మరణం చెందారని గుర్తు చేశారు. అటవీ పరిసర ప్రాంతాల ప్రజలు కూడా ఎవరైనా అడవుల్లోకి ప్రవేశిస్తున్న సమాచారం ఇవ్వాలని కోరారు. అడవుల్లోకి షికారుకు, పార్టీలు చేసుకునేందుకు వెళ్ళవద్దని, అన్ని కళాశాలలకు లేఖలు కూడా రాయడంతో పాటు మీడియా ద్వారా ప్రచారం చేస్తామని డీఎఫ్ఓ పేర్కొన్నారు.

## రాజంపేటలో దోపిడి దొంగల మకాం!!

**పక్కా రెక్కీ...తలుపులు వేస్తే బద్దలే**

**వరుస దొంగతనాలతో జనం బెంబేలు**

**వేసవి సెలవుల్లో ఇళ్లు వదిలి వెళ్లాలంటే భయం భయం**

**నామ మాత్రంగా పోలీసుల నిఘా**

**మాజీ మంత్రి బంధువు ఇంట్లో చోరి**

రాజంపేట అర్బన్, మే 12, ప్రభాతవార్త:



రాజంపేటలో దోపిడి దొంగలు మకాం వేశారు. వేసవి సెలవులకు ఊరికి వెళ్లేందుకు తాళాలు వేస్తే చాలు ఆ ఇంట్లో పడి ధ్వంసం చేస్తున్నారు. ఒకటి కాదు రెండు కాదు ప్రతి రోజు రాజంపేట పట్టణంలో చోరీలు జరుగుతున్నాయి. దొంగల ముఠా సభ్యులు పగలంతా రెక్కీ నిర్వహిస్తున్నారు. వీధుల వెంట తిరుగుతున్నారు. ఇంటికి తాళాలు వేస్తే ఇళ్లు ఖాలీగా ఉందని మాట కలుపుతారు. ఎక్కడికెళ్లారని ప్రశ్నిస్తారు. ఊర్లో లేరంటే చాలు ఆ ఇంట్లో పడి దోచుకుపోతున్నారు. దీన్ని బట్టి చూస్తే పక్కా రెక్కీ చేసి ఇళ్లను దోచుకుంటున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఉదాహరణగా రాజంపేట పట్టణం విద్యానగర్లో వారం రోజుల క్రితం సాయి అనే టీచర్ సాయంత్రం కర్ణాటకకు బస్సులో టూర్కు బయలుదేరాడు. విద్యా నగర్లో ఉంటున్న సాయి పక్కింట్లోనే మరో టీచర్ కారు పెట్టుకునేందుకు రాత్రి వేళ 11వరకు కూలీలతో షెడ్డు వేసే పనిని చేపట్టారు. రాత్రి 11గంటలకు పని అయిపోయి ఇంట్లోకి వెళ్లిపోయారు. వారు వెళ్లిన గంటలోపే సాయి ఇంట్లో దొంగలు పడ్డారు. 50గ్రాముల బంగారు, లక్షా 20వేల నగదును దోచుకువెళ్లారు. తలుపులు బద్దల కొట్టి దొంగలు చోరికి పాల్పడ్డారు. కర్ణాటక లోని చింతామణి వద్దకు సాయి వెళ్తున్న బస్సు చేరిన తర్వాత పక్కింటి వారు ఇంట్లో ఎవరిని పెట్టి వెళ్లావని తెల్లవారుజామునే లైట్లు వెళుగుతున్నాయంటూ చెప్పారు. తలుపులు కూడ తెరిచి ఉన్నాయని చెప్పడంతో సాయి గుండు గుభేల్ మంది. ఇంట్లో ఎవరూ లేరని చెప్పారు. దీంతో దోపిడి జరిగిన విశయం తేలింది. అయితే పోలీసులు సంఘటనా జరిగిన 5రోజులకు కూడ కేసు నమోదు చేయకపోవడం గమనార్హం. తాజాగా ఆదివారం రాత్రి మాజీ మంత్రి సోమినేని సరస్వతి మరిది టీచర్ మురళీ బెంగుళూరులో ఉంటున్న తన కొడుకు వద్దకు వేసవి సెలవులకు అని వెళ్లారు. ఆయన అటు వెళ్లిన వెంటనే అర్ధరాత్రి ఇంట్లో దొంగలు పడ్డారు. దొరికిన కాడికి దోచుకున్నారు. 4 రోజుల క్రితం రాజంపేట పట్టణంలోని బైపాస్ రోడ్డులో 20లక్షల మేర బంగారు నగదును దోపిడి దొంగలు దోచుకున్నారు. వేసవి సెలవులకు వెళ్లాలంటే ఉద్యోగులు భయపడి పోతున్నారు. వరుస దొంగతనాలతో జనం బెంబేలెత్తుతున్నారు. పోలీసులు దోపిడి దొంగలను పట్టుకునేందుకు నిఘా తీవ్రం చేయాల్సిన అవసరం ఉంది. నామ మాత్రపు నిఘా ఉండటంతో దొంగలు బరితెగిస్తున్నారు. బీట్ కానిస్టేబుల్లు ఒక్కసారి విజిల్ వేసి తమకు కేటాయించిన ప్రాంతంలో వెళ్లిపోతున్నారు. వెంటనే దొంగల పడుతున్నారు. గస్తీని ముమ్మరం చేయకపోతే ప్రజల్లో భయాందోళనలు మరింత పెరిగే అవకాశం ఉంది. ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించే విశయంలో పోలీసు ఉన్నతాధికారులు రాజంపేట పట్టణంలో పోలీస్ నిఘాను కట్టుదిట్టం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాజంపేటలో అటు అర్బన్ పోలీస్ స్టేషన్ పక్కనే మన్నూరు పోలీస్స్టేషన్, ఇద్దరు సీఐలు, ముగ్గులు ఎస్ఐలు ఉండటమే కాకుండా సబ్ డివిజన్ కేంద్రంగా రాజంపేటలో ఐపీఎస్ అధికారి పనిచేస్తున్న దొంగలు భయపడకుండా ఇళ్లను ధ్వంసం చేస్తున్నారంటే పోలీసుల పనితీరుపై వారికి ఎంత ధైర్యం ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఇకపైనా రాజంపేటలో చోరీలు జరగకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటామని ఆశిద్దాం.

# భువనగిరి పల్లెలో నేడే లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం



నరసింహ స్వామి గ్రామోత్సవ సేవలో జగన్మోహన్ రాజు



స్వామికి సమర్పించేందుకు గ్రామోత్సవం వెంట మొలకలతో వెళుతున్న మహిళలు

రాజంపే అర్బన్, మే 12, ప్రభాతవార్త:

రాజంపేట పట్టణం భువనగిరి కొండపై వెలసిన లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో సోమవారం స్వామికి ప్రత్యేక పూజల తర్వాత ఉత్సవరుల గ్రామోత్సవం నిర్వహించారు. ఆ గ్రామోత్సవంలో లక్ష్మీ నరసింహ స్వామి వాహణ సేవలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు పాల్గొన్నారు. అంతకుముందు స్వామిని దర్శించుకునేందుకు వచ్చిన జగన్మోహన్రాజుకు ఆలయ పాలకమండలి సభ్యులు, అర్చకుల పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం అర్చన కార్యక్రమంలో జగన్మోహన్ పాల్గొన్నారు. ఆయనకు వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం గ్రామంలో వైభవంగా గ్రామోత్సవం జరిగింది. రాత్రి లక్ష్మీ నరసింంహ స్వామి గరుడసేవలో తరలించారు. బ్రహ్మోత్సవాలలో అతి ముఖ్యమైన గరుడసేవలోని గ్రామస్థులు పెద్దఎత్తున పాల్గొన్నారరు. మంగళవారం స్వామి కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ పాలక మండలి అన్ని ఏర్పాట్లు చేసింది. కళ్యాణోత్సవానికి మాజీ మంత్రి పసుపులేటి బ్రహ్మయ్య తనయులు ప్రదీప్కుమార్, పవన్కమార్లు ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు.

### శ్రీశ్రీశ్రీ నల్లగంగమ్మతల్లికి కుటుంబ సమేతంగా

## పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి



రాయచోటి అర్బన్, మే 12: ప్రభాతవార్త

రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుటుంబ సమేతంగా సోమవారం సంబేపల్లి మండలం, సంబేపల్లిలో శ్రీశ్రీశ్రీ నల్లగంగమ్మతల్లి జాతరలో పాల్గొని గంగమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పించారు.అనంతరం మంత్రివర్యులు భక్తిశ్రద్ధలతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మండపానికి చేరుకున్న ముఖ్య అతిథులకు ఆలయ అర్చకులు వేదాశ్వీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి శ్రీ శ్రీ శ్రీ నల్ల గంగమ్మ తల్లి జాతరకు ప్రజలు విశేష సంఖ్యలో హాజరు కావడం జరిగిందని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆలయ కమిటీ నిర్వాహకులకు సూచించారు.ఈ సందర్భంగా సంబేపల్లి మండల ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై మంత్రివర్యులకు ఘన స్వాగతం పలికారు.



## సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి

రాయచోటి అర్బన్, మే 12 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. లక్కిరెడ్డిపల్లి మండలం దిగువ వడ్డేపల్లి గ్రామానికి చెందిన గంగమ్మ తన భర్త 2023లో చనిపోయాడని, తనకు వితంతు పింఛను వచ్చేలా చూడగలరని జిల్లా కలెక్టర్కు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, ఎస్డిసి రాఘవేంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## భక్త జనంతో పోటెత్తిన వెయ్యి నూతుల కోన

పెండ్లిమర్రి, మే 12, ప్రభాతవార్త:



మండలంలోని చిన్నదాసరిపల్లెలో వెలసిన లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం భక్తులతో పోటెత్తితంది. భక్తులు స్వామి వారిని క్యూలైన్లలో వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. వెయ్యి నూతుల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో కమలాపురం ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నరసింహ స్వామి అనుగ్రహం భారత సైనికులపై ఉండాలని ఆయన కోరుకున్నారు. ఎంతో విశిష్టత కలిగిన నరసింహ స్వామిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పిన్నిపాటి హరిప్రసాద్, మండల కమిటీ అధ్యక్షుడు గంగిరెడ్డి, కిశోర్కుమార్రెడ్డి, అన్నమయ్య, ఈశ్వర్రెడ్డి, ఆలయ నిర్వాహకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



# మిట్స్‌లో స్కాలర్‌షిప్ లపై అవగాహన సదస్సు

కురబలకోట మే 12 ప్రభాతవార్త

మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ (మిట్స్)లోని ఇంగ్లీష్ మరియు విదేశీ భాష విభాగాము వారు ఐఈఎల్ఎస్ మరియు విదేశాలలో చదువుకోవడానికి స్కాలర్‌షిప్‌ల లభ్యత పై కళాశాల క్యాంపస్‌లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సెషన్ యొక్క ప్రాథమిక లక్ష్యం ప్రపంచ కెరీర్ మార్గాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం, ప్రామాణిక పరీక్ష లు మరియు స్కాలర్‌షిప్ మార్గాల ద్వారా లభించే అంతర్జాతీయ విద్యా అవకాశాల గురించి అవగాహన కల్పించడం జరిగినది అని విభాగాధిపతి సమీనా అన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ గా ఎ. అనిల్ కుమార్, ఆర్వ మేనేజ్మెంట్ సర్వీస్ హైదరాబాద్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే వివిధ విభాగాలలోని విద్యార్థులు ప్రపంచ విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ సంస్థలు మరియు ప్రైవేట్ సంస్థలు అందించే స్కాలర్‌షిప్ ల గురుంచి విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని ఆయన అన్నారు. విద్యార్థి యొక్క ప్రపంచ ప్రొఫైల్‌ను రూపొందించడంలో భాషా ప్రావీణ్యం చాలా ముఖ్యమని, కమ్యూనికేషన్ నైపుణ్యాలు మరియు సాఫ్ట్ స్కిల్స్ యొక్క ప్రాముఖ్యత ఎంతైనా అవసరం అని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు కు బలమైన విద్యా ట్రాక్ రికార్డ్ ఉన్న ఆర్థికంగా సవాలు చేయబడిన నేపథ్యాల నుండి వచ్చిన విద్యార్థుల కోసం రూపొందించబడిన విద్యా రుణాలు గురుంచి మరియు ప్రభుత్వ సంస్థలు ఇచ్చే స్కాలర్షిప్ ల పై అవగాహన కల్పించారు. యుఎస్(US), యుకె(UK),కెనడా, ఆస్ట్రేలియా, జర్మనీ మరియు ఇతర దేశాలలోని అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలకు దరఖాస్తు చేసుకోవాలనుకునే విద్యార్థులకు డాక్యుమెంటేషన్ అవసరాలు, సమయపాలనలు మరియు ఆచరణాత్మక చిట్కాలు అందించారు. విద్యార్థులు ప్రపంచ విద్యా అవకాశాలను అనుసరించడంలో చురుగ్గా ఉండాలని మరియు క్యాంపస్‌లో అందుబాటులో ఉన్న వనరులు మరియు మార్గదర్శకత్వాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పరిశోధనలపై మరియు కెరీర్ పై ద్రుష్టి పెట్టాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ప్రసన్న కుమార్, ఆర్వ మేనేజ్మెంట్, హైదరాబాద్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, ఇంగ్లీష్ విభాగాధిపతి డాక్టర్ సమీనా తదితరులు పాల్గొన్నారు.



## నేడు రేపు శ్రీవారినగర్‌లో గంగమ్మ జాతర

మదనపల్లి మే 12 (ప్రభాతవార్త)



పట్టణ సమీపంలోని అనప గుట్ట శ్రీవారినగర లో వెలసి ఉన్న గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ బోయకొండ గంగమ్మ వార్షిక జాతర మంగళవారం బుధవారం రెండు రోజులు పాటు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం అమ్మవారికి ఉదయం అభిషేకం, అలంకరణ, ఆగం చెప్పబడుతుందన్నారు. రాత్రి 10 గంటలకు కోలాటలు మేళతాళాలతో అమ్మవారి ఊరేగింపు ఢీలు బోనాలు మోయుట జరుపబడుతుందన్నారు. 14 బుధవారం పగలు తిరునాల వైభవంగా జరుగుతుందన్నారు. భక్తులందరూ అమ్మవారి పూజల్లో పాల్గొని తీర్థప్రసాదులు స్వీకరించాల్సిందిగా కమిటీ సభ్యులు తెలిపారు.

## అన్నమయ్యకు బిజెపి నేతల పుష్పాంజలి



(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)

రాజంపేటలోని తాళ్లపాకలో వెలసి ఉన్న శ్రీ తాళ్లపాక అన్నమాచార్య విగ్రహానికి 617 వ జయంతి సందర్భంగా రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడు, బిజెపి నేతలు సోమవారం పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు, బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ లు మాట్లాడుతూ తొలి తెలుగు వాగ్గేయ కారుడు సాక్షాత్తు కలియుగ దైవమైన వెంకటేశ్వర స్వామి పైన 32వేల సంకీర్తనలు రచించి పాడినటువంటి గొప్ప వ్యక్తి శ్రీ తాళ్లపాక అన్నమాచార్యులు అన్నారు. అన్నమయ్య మన రాజంపేట మండలంలో జన్మించడం మనందరి మహాత్భాగ్యమన్నారు. గత ఐదు సంవత్సరాల్లో తాళ్లపాక అన్నమాచార్యుల ప్రాజెక్టు టిటిడి పూర్తిగా నిర్లక్ష్యంగా వహించారని ఇక్కడ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, ఈ కూటమి ప్రభుత్వంలో ఒక మంచి రోడ్డు మ్యాప్ తో తాళ్లపాక అభివృద్ధి చెందాలని అధికారుల దృష్టికి స్థానిక సమస్యలన్నిటిని త్వరలో తీసుకుపోతామని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వై సురేష్ రాజు, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం

పీలేరు మే 12 ప్రభాతవార్త :

ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభమైనట్లు చీఫ్ సూపరిడెంట్ జయ భారతి తెలిపారు. మండల కేంద్రం వెనకాల కూడా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం నుండి సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభమైనట్లు తెలిపారు. 2024 25 వ సంవత్సరానికి గాను జరిగిన పరీక్షలలో తప్పిన విద్యార్థులు మరియు ఇంప్రూవ్మెంట్ విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. సోమవారం తెలుగు, హిందీ, సంస్కృతం పరీక్షలను ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరముల విద్యార్థులకు నిర్వహించడం జరిగిందన్నారు. ఉదయం 45 మంది పరీక్షలు హాజరు అయినట్లు తెలిపారు.మధ్యాహ్నం నలుగురు పరీక్షలు రాయవలసి ఉండగా ఒక్కరు గైర్హాజరై ముగ్గురు మాత్రమే పరీక్షలు రాసినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు జరగకుండా సీఐ గురునాథ, ఎస్సై రామాంజనేయులు తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ ఆఫీసర్ భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

## సబ్సిడీపై పశువుల దాన రైతులకు పంపిణీ

కురబలకోట మే 12 ప్రభాతవార్త



మండల పశువైద్య కేంద్రంలో సోమవారం తంబళ్ళపల్లి నియోజకవర్గ ఇంచార్జీ జయచంద్రరెడ్డి చేతుల మీదుగా కరువు దాణాను సరఫరా కార్యక్రమమును ప్రారంభించం జరిగినది. మండలం నందు తొలి విడతగా 250 బస్తాలు (50కిలు) రావ్వడ జరిగినది. ఈబస్తాలను 50 సబ్సిడి తో రైతు వాటా 555/ రూ లబ్దిదారులకు ఇవ్వడ జరిగినది. ఈ దాణా సరఫరా కార్యక్రమము మూడు నెలలు పాటు జరుగుతుంది. పాడి రైతులకు లబ్దిచేకూర్చిలా చర్యలు తీసుకోవ్వడ జరిగినది. ఈ కార్యక్రమము నందు మండల కన్వీనర్ సురేంద్రయాదవ్, సహాయ సంచాలకులు డా శ్రీధర్ రెడ్డి, పశు వైద్య డాక్టర్లు డా నవీన్, డా నవ్యశ్రీ, సిబ్బంది కార్తీక్, మంజునాథ్, అమర పాల్గొన్నడ జరిగినది.

## కార్మిక చట్టాలను కాల రాయడం తగదు




బద్వేలు, మే 12, ప్రభాతవార్త

ఈనెల 20వ తేదీన నాలుగు లేబర్ కోడ్‌లును, రైతు నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్‌తో దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి బందెల ఓబయ్య, స్టాండింగ్ కమిటీ మెంబర్ సంగటి చంద్రశేఖర్‌లు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక భగత్‌సింగ్‌నగర్ పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో మొత్తం 44 కార్మిక చట్టాలలో 29చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మోడీ ప్రభుత్వం మార్చిందనీ. ఇందులో వెజ్ కోడ్ ను కరోనాకు ముందే 2019 లో పార్లమెంటు ఆమోధించింది మిగిలిన 3కోడ్ లను మొదటి కరోనా దశలో ఆమోదించారు. వీటికి వ్యతిరేకంగా 7 మరియు 8 ఏళ్ల నుంచే దేశవ్యాప్త సమ్మెళ రూపంతో సహకార్మిక వర్గం అనేక విధాలుగా ఆందోళనలు సాగిస్తున్నది రాజ్యాంగం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఆమోదించాక లేబరు కోడ్స్ అమలులోకి రావాల్సి ఉంది అందుకే నేటికీ అమలులోకి రాలేదనీ, ఆటంకాలు కూడా తొలగి రేపో మాపో వాటిని అమలు చేయడానికి సిద్ధంగా వున్నారు. రాజ్యాంగం ఉనికిలోనికి వచ్చి 75 ఏళ్ళు నిండిన ఈ కాలంలో అనేక దశాలు ఉప దశాలల్లో భారత కార్మిక వర్గం మీద అనేక దాడులు జరిగాయి ఇవన్నీ ఒక ఎత్తు అయితే ఈ లేబర్ కోడ్ ద్వారా సాగించే దాడి మరో ఎత్తు అందుకు ఒక కారణం ఉంది కార్మిక వర్గం మీద పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ముసుగులో పెట్టుబడిదారీ వర్గం సాగించిందనీ, ఈసారి లేబర్ కోడ్ల ద్వారా జరిగే దాడి ఆ కోవలోకి రాదన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కే జకరయ్య బి అనిల్ కుమార్‌లతోపాటు ఈ సమావేశంలో లిబరేషన్. కార్మిక నాయకులు. రామరాజు. బాబు. విజయరావు. సంజీవ్. గుర్రప్ప. చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక నిధులు కేటాయించండి

ప్రొద్దుటూరు, మే 12, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని మంత్రి నారా లోకేష్ ను ప్రొద్దుటూరు టిడిపి మాజీ ఇంచార్జ్ డాక్టర్ జి.వి. ప్రవీణ్ కుమార్ రెడ్డి కోరారు. సోమవారం ఉండవల్లిలోని మంత్రి లోకేష్ నివాసంలో ఆయన కలిశారు. అనంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రొద్దుటూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడిన నాయకులకు మరియు కార్యకర్తలకు నామినేటెడ్ పదవులలో సముచిత స్థానం కల్పించాలని కోరారు. ప్రొద్దుటూరులో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు మరియు త్వరలో కడపలో జరగనున్న మహానాడుపై చర్చించారు.

## పౌర్ణమి సందర్భంగా అన్నదానం




ప్రొద్దుటూరు, మే 12 ప్రభాతవార్త

పట్టణంలో గత మూడేళ్లుగా టిడిపి బీసీ నాయకులు శ్రీకృష్ణాలయ యాదవ సేవా కమిటీ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం మరియు ప్రతినెల పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా సోమవారం పౌర్ణమి సందర్భంగా టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని శ్రీ శ్రీ చిన్నమ్మ తల్లి పెద్దమ్మ తల్లి దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ప్రొద్దుటూరు వాసులే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొని తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరాయంగా ప్రతి శనివారం మరియు ప్రతి పౌర్ణమి రోజున పేదలకు అన్నదాన చేయడం సంతృప్తిని కలిగిస్తుంది అన్నారు. ముఖ్యమైన సమయాల్లో కూడా ఆలయాలు, పెళ్లిళ్ల తదితరచోట్ల భోజన ఏర్పాట్లను చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అన్నదాతనే కాకుండా ఎంతో మంది విద్యార్థులకు చదువుకునేందుకు ఆర్థిక చేయూతనిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఈ కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగించడానికి తన శాయ శక్తుల కృషి చేస్తానని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చల్లా రవి శంకర్ యాదవ్ మూరబోయిన శ్రీనివాస్ యాదవ్ సీతంపల్లి రమణ నల్లం రవిశంకర్ బంగి శివ యేసునాథరెడ్డి బోడెం ప్రసాద్ నాయి బ్రాహ్మణ సంఘం శ్రీనివాసులు జయచంద్ర యాదవ్ చింతల రాఘవేంద్ర యాదవ్ పూల బాషా తదితరులు పాల్గొన్నారు.

## మే 20 లోగా నమోదు చేసుకోవాలి

పీలేరు మే 12 ప్రభాతవార్త :



మండలంలోని అర్హులైన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం , కేంద్ర ప్రభుత్వం కలిసి అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ పథకాల కింద మే నెలాఖరులోపు మొత్తం రూ.20,000 ఆర్థిక సహాయాన్ని మూడు విడతలుగా వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయనుంది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.14,000, కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం ద్వారా రూ.6,000 అందించనుంది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిని ఓ.రమాదేవి స్థానిక మీడియాతో మాట్లాడుతూ ఈ ఆర్థిక సహాయాన్ని పొందాలనుకునే ప్రతి అర్హత కలిగిన రైతు మే 20వ తేదీ లోపు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రంలోని సిబ్బందిని సంప్రదించి అన్నదాత సుఖీభవ పోర్టల్‌లో నమోదు చేసుకోవాల్సిన అవసరం ఉంది. రైతులు తమ ఆధార్ నంబరు, భూమి వివరాలు మరియు వెబ్‌ల్యాండ్ సమాచారం సరిగ్గా ఉన్నదిగా నిర్ధారించుకొని, ఈకెవైసీ ప్రక్రియను పూర్తి చేయాలి. ఈ పథకాలకు అర్హులైనవారు భూములపై హక్కులు కలిగిన రైతులు మాత్రమే. అయితే, కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేసేవారు, స్థానిక సంస్థల శాశ్వత ఉద్యోగులు, నెలకు రూ.10,000కు మించిన పెన్షన్ పొందేవారు, ఆదాయ పన్ను చెల్లించే వారు, రాజ్యాంగబద్ధ పదవులు కలిగిన ఎమ్మెల్యేలు, ఎంపీలు వంటి వారు ఈ పథకాలకు అనర్హులని ఆమె తెలిపారు. అర్హత కలిగిన ప్రతి రైతు తప్పనిసరిగా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మండల వ్యవసాయ అధికారిని సూచించారు.

## చెంబకూరు సమీపంలో మహిళ దారుణ హత్య

రామసముద్రం మే 12 ప్రభాతవార్త



మండలం ఎలకపల్లిలో మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది.సి ఐ సత్యనారాయణ వివరాలమెరకు ఎలకపల్లె సమీపంలోని వ్యవసాయ పొలం గట్టున ఓ మహిళ 25 నుంచి 35 సంవత్సరాలు కలిగిఉంటాయి గుర్తుతెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి పెట్రోల్ పోసి నిప్పు పెట్టినట్లు తెలిపారు. మృతి చెందిన మహిళ ఎవరు, ఎవరు చంపారు, ఇందుకు గల కారణాలను త్వరలోనే తెలుసుకుంటామని తెలిపారు. మృత దేహాన్ని శవ పరీక్షల నిమిత్తం పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సి ఐ సత్యనారాయణ తెలిపారు. మదనపల్లె డిఎస్పి మహేంద్ర సంఘటనా స్థలానికి చేరుకుని మృత దేహాన్ని పరిశీలించారు. సంఘటనా స్థలం కర్నాటకకు దగ్గరలో ఉండడంతో ఆంధ్ర సరిహద్దుల్లో కర్ణాటకలో ఉన్న పోలీస్టేషన్‌లకు మృతి చెందిన మహిళ ఫోటోలను పంపి, సమాచారం తెలుసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. స్థానిక విఆర్‌వో ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డిఎస్పి మహేంద్ర సీఐ సత్యనారాయణ, ఇంచార్జ్ ఎస్సై తిప్పేస్వామి తెలిపారు. కాలిపోయిన మృతి చెందిన మహిళ మృతదేహం వద్దకు సోమవారం చిత్తూరు డాగ్ స్క్వాడ్ బృందం చేరుకుంది డిఎస్పీ మహేంద్ర, సీఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో మహిళ మృతదేహం దగ్ధం అయిన చోటి నుంచి ఎలకపల్లె మీదుగా కమ్మవారిపల్లె రోడ్డు వరకు వెళ్లాయి.

## మృతి చెందిన వ్యక్తికి ఆర్థిక సహాయం

రామసముద్రం మే 12 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని హుస్సేన్ ఆరు నెలల నుంచి అనారోగ్యంతో మంచానపడ్డాడు ప్రభు వికలాంగుల పోరు సంఘం సభ్యుడు అనారోగ్యంతో మృతి చెందడంతో దహన సంస్కారాలకు గ్రూప్ సభ్యులు ఆర్థిక సాయం కుటుంబ సభ్యులకు అందించిన వికలాంగుల అధ్యక్షుడు సోమశేఖర్, వెంకటేష్, బాబాజాన్, రెడ్డి ప్రసాద్, కదిరప్ప, నాగరాజ, కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

## వైభవంగా నిత్యకళ్యాణమూర్తుల బ్రహ్మోత్సవాలు



కమలాపురం మే 12 ప్రభాతవార్త

నిత్య కళ్యాణ దేవత మూర్తులుగా వెలుగుందుతున్న శ్రీ రామాపురం మహా పుణ్యక్షేత్రంలో శ్రీ మహాలక్ష్మి సమేత మోక్ష నారాయణ స్వామి శ్రీ వల్లి దేవసేన సమేత ద్వికంధర షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల బ్రహ్మోత్సవాలలో మూడవరోజు భాగంగా ఉదయం ప్రధాన దేవత మూర్తుల అభిషేకం, మన్యు సూక్తపారాయణం, నవగ్రహ హోమ పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం లలిత సహస్రనామావళి పారాయణం రుద్ర హోమం ,మంత్రపుష్పం, మహా మంగళహారతిలో ప్రధాన దేవతామూర్తులు భక్తులకు దర్శనమిచ్చారు. మధ్యాహ్నం ఆలయ నిర్వహకులు సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో అన్నదాన సేవా కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ఆలయం మాడవీధులలో మోక్ష నారాయణుడు గజ వాహనంపై, వల్లి దేవసేన షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారు శేష వాహనంపై విహరించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు తీర్థ ప్రసాదాలు అందించారు. బ్రహ్మోత్సవాలు మూడో రోజు భాగంగా మాజీ ఎమ్మెల్యే పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి నిత్య కళ్యాణ దేవత మూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు కాశీభట్ల సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు పూర్ణకుంభతో స్వాగతం పలికారు. అనంతరం రవీంద్ర రెడ్డిని ప్రముఖ వేద పండితులు గణాపాటి వంశీ శర్మ స్వామి వేద పండితులు ఆశీర్వచనం చేశారు.

## దేశవ్యాప్త సమ్మెకు నోటీస్ అందజేత

పీలేరు మే 12: ప్రభాతవార్త



వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

సోమవారం, అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో, కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని పంచాయతీ కార్యాలయాధికారికి గ్రామ పంచాయతీ కార్మికులు మరియు స్వచ్ఛభారత్ కార్మికుల తరఫున సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. మే నెల 20వ తేదీన దేశ వ్యాప్తంగా నిర్వహించనున్న సమ్మె కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా నుంచి కూడా కార్మికులు పాల్గొననున్నట్లు ఈ నోటీసులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రామ పంచాయతీ కార్మిక సంఘం అధ్యక్షులు ధనాసి వెంకటరామయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. సురేంద్రబాబు పాల్గొని, కార్మికుల సమస్యలు, వారి హక్కుల సాధన కోసం ఈ సమ్మెలో పాల్గొంటున్నట్లు వివరించారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

చాపాడు. మే 12. ప్రభాతవార్త



మండల పరిధిలోని విశ్వనాధపురం ప్రధాన రహదారివద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. దువ్వూరు మండలం గుడిపాడు గ్రామానికి చెందిన మార్తల గురివిరెడ్డి స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద వాచ్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. సోమవారం పొద్దుటూరు రోడ్డు వైపు నుండి మైదుకూరు వెళుతున్న ప్రమాదవశాత్తు కారు ఢీకొనడంతో మృతుడు గురివిరెడ్డి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. పంచనామా నిమిత్తం శవాన్ని ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చాపాడు పోలీసులు తెలిపారు.

## శ్రీవీరాంజనేయనికి పౌర్ణమి వేడుకలు

రామసముద్రం మే 12 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని గుంతలపేట అతిపురాతన శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో సోమవారం వారం పౌర్ణమి వేడుకలు రామకోటి ఘనంగా నిర్వహించారు. ఉదయం అర్చనలు, పంచామృతాభిషేకాలు, విశేషా అలంకరణలతో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. పూజారి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మండలంలోని గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు కోలాటాలు, భజనలు నిర్వహించారు. గ్రామస్థులు భక్తులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలు పేదలకు ఓ వరం

కురబలకోట మే 12 ప్రభాతవార్త

ఉచిత వైద్య శిబిరాలు పేదలకు ఓ వరం లాంటిదని వక్తలు సాయి లోకేష్, ద్వారకనాధులు సోమవారం తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగపరచుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ అన్నారు. స్థానిక హై స్కూల్ ఆధ్వర్యంలో బలిజ సేవా సంఘం అధ్యక్షులు శెట్టి సీతారాం ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో బెంగళూరుకు చెందిన వైదేహి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్య నిపుణులు పాల్గొన్నారు. క్యాన్సర్ బిపి షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు ఈ వైద్య శిబిరంలో ఉచితంగా వైద్యం చేసి మందులను పంపిణీ చేశారు. ఈ శిబిరంలో 160 మంది రోగులు పాల్గొన్నారు. ఈ శిబిరంలో ఎన్టీఆర్ శశి కింద 15 మందికి ఉచితంగా చేసేందుకు ఎంపిక చేశారు. ఈ శిబిరంలో వైద్య నిపుణులు గాయత్రి దివ్య జమాన్ వర్ష సిరి హర్షిత ప్రదీప్ సత్య ప్రజ్ఞ నిజాములు పాల్గొన్నారు. క్యాంపు కోఆర్డినేటర్ లోకేశ్వర్లు పాల్గొన్నారు.



## వీర జవాన్ మురళి నాయక్ మృతి బాధకరం

టిడిపి నేతలు రఘునాథ్ రెడ్డి, రామమునిరెడ్డి



వేంపల్లె మే,12 :(ప్రభాత వార్త)

దేశం కోసం ప్రాణాలర్పించిన శ్రీసత్యసాయి జిల్లా, కల్లితాండాకు చెందిన వీర జవాన్ మురళి నాయక్ మృతి చాలా బాధాకరమని తెలుగుదేశం పార్టీ నేతలు రఘునాథ్ రెడ్డి, రామమునిరెడ్డిలు అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో వీర జవాన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారత్ మాతాకు జై, మురళి నాయక్ అమర్ రహై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుక్త వయసులోనే దేశ సేవలో ప్రాణాలు కోల్పోయిన అగ్ని వీరుడు మురళి నాయక్ సేవలతో భారతావని పునీతమైందన్నారు. సరిహద్దుల్లో దేశం కోసం పోరాడుతూ వీర మరణం పొందారని, వీర జవాన్ సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, భాస్కర్, జబిల్లాహ్, వేమకుమార్, మళ్ళీ. యాసీన్, ఆదినారాయణ, మొహమ్మద్, పాపిరెడ్డి,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## దేశ సైనికుల సంక్షేమం కొరకు ప్రత్యేక పూజలు



ప్రొద్దుటూరు అర్బన్, జూలై 11, ప్రభాతవార్త :

భారత దేశ సైనికులు అందరు సురక్షితంగా ఉండాలని వారి సంక్షేమం కొంకు స్థానిక రామేశ్వరంలోని హనుమత్ లింగేశ్వర స్వామికి పాలాభిషేకంతో సోమవారం పట్టణంలోని ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. లక్కి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలందరూ శత్రుదేశంతో, ఉగ్రవాదుల దాడుల నుండి రక్షింపబడుతున్నారంటే దేశ సైనికుల రక్షణ కవచంతో నేనని వారు నిరంతరం ప్రజల రక్షణ కొరకు ప్రాణ త్యాగాలకు సైతం సిద్ధపడుతున్నారని అటువంటి వారి సంక్షేమం కోసం దేశ ప్రజలందరూ దేవుని ప్రార్థించాలని అవసరమైతే వారి ప్రాణాలకు రక్షణ కొరకు మనమందరం కూడా తోడ్పడాలని ఆయన కోరారు. ఇటీవల పహల్గాంలో ఉగ్రవాదులు విరుచుకుపడి 28 మంది పర్యాటకులను విచక్షణా రహితంగా కాల్చి చంపడం దుర్మార్గమైన చర్య అని అటువంటి ప్రమాదకరమైన ఉగ్రవాదులను ఎరివేయడంలో భారత సైనికులు చూపిన ఎగువ అమోఘమైనదని ఆయన కొనియాడారు. ఇటీవల శత్రు సైనికులతో వీరోచితంగా పోరాడి అమరుడైన మురళి నాయక్ కు ఆత్మ శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని పరమశివుని ప్రార్థిస్తున్నామన్నారు.ఈ పూజా కార్యక్రమంలో ఎదుగూరు శ్రీనివాసుల రెడ్డి, అమర వెంకట నరసయ్య, పేరూరు ఆంజనేయులు, వంకదార చిన్న పుల్లయ్య, ఉలసాల వెంకటకృష్ణ, భాస్కర్, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పక్రుతి వ్యవసాయంపై అవగాహన



ప్రకృతి వ్యవసాయ ఉపయోగాలు తెలుపుతున్న అధికారులు.

చిట్వేలి, మే 12 , ప్రభాతవార్త:

లాభాలతో పాటు ఆరోగ్యాన్ని రక్షించే ప్రకృతి వ్యవసాయాన్ని రైతులు అలవర్చుకునేలా క్షేత్రస్థాయి సిబ్బంది పనిచేయాలని సంబంధిత అధికారులు సూచించారు. సోమవారం వెలుగు కార్యాలయంలో వ్యవసాయ అధికారి సందీప్, ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ ఆధ్వర్యంలో క్షేత్ర సాయి సిబ్బందికి ఖరీఫ్ సీజన్ లో చేపట్టవలసిన ప్రకృతి వ్యవసాయం సాగు గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రసాయన ఎరువులు పురుగుమందులు వాడకం లేకుండా భూమిని సంరక్షించడం, ప్రకృతి సమతుల్యతను పరిరక్షించే ప్రకృతి వ్యవసాయానికి పెద్దపీట వేసే విధంగా క్షేత్ర సహాయ సిబ్బంది పని చేయాలని వారు అన్నారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఓ చంద్రకళ, ప్రకృతి వ్యవసాయ క్షేత్రస్థాయి సిబ్బంది, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ, ఇసుక, ఎర్రచందనం రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

సిద్ధవటం 12 మే ప్రభాతవార్త



అక్రమంగా ఇసుక, ఎర్రచందనం, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టరీత్యా చర్య తప్పవని ఎస్సై మహమ్మద్ రఫీ తెలిపారు మండల కేంద్రమైన సిద్ధవటం పోలీస్ స్టేషన్లో మండల ఎస్సై మహమ్మద్ రఫీ సోమవారం మాట్లాడుతూ అక్రమంగా ఇసుక రవాణా ఎర్రచందనం రవాణా పాల్పడితే చట్టరీత్యా చర్యలు తప్పవని మండల ఎస్సైమహమ్మద్ రఫీ హెచ్చరిక జారీ చేశారు కొండ సంపద, అక్రమ ఇసుక రవాణా జరగకుండా కొన్ని సమసాత్మక స్థావరాలలో నిఘా ఏర్పాటు చేశామని పెన్నా పరివాహ ప్రాంతాలలో అక్రమ ఇసుక రవాణా జోరుగా కొనసాగుతున్నట్లు స్థానికుల నుండి ఫిర్యాదులు అందుతున్నాయని కొన్ని పెన్నా పరివాహ ప్రాంతాలలో ఇసుక రవాణా జరగకుండా దాడులు నిర్వహిస్తామని పల్లె ప్రాంతాలలో అనుమానిత వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే సమాచారం తెలపాలని మండల వాసులకు తెలియజేశారు అక్రమ ఇసుక, రవాణా, ఎర్రచందనం రవాణా పాల్పడితే చట్టరీత్యా చర్యలు తప్పవని ఎస్ఐ మహమ్మద్ రఫీ అన్నారు

## మట్కా నిర్వహిస్తున్న వ్యక్తులు అరెస్ట్

కమలాపురం మే 12 ప్రభాతవార్త

కడప జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, కడప డీస్పీ వెంకటేశ్వర్లు మరియు కమలాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ షేక్. రోషన్ పర్యవేక్షణలో కమలాపురం పోలీస్ స్టేషన్ ఎస్సై ఏ. విద్యాసాగర్ తన సిబ్బందితో కమలాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో మట్కా అను జూదం ను నిర్వహిస్తుండిన 9 మంది మట్కా బీటర్లను పట్టుకొని వారి దగ్గర నుండి మొత్తం 19,590/ రూపాయలను స్వాదీన పరచుకుని వారిపై కేసును నమోదు చేసి కమలాపురం కోర్టు వారి ముందు హాజరుపరచగా, సదరు వ్యక్తులను రిమాండ్ కు పంపడమైనది. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, అందుకు సహకరించినా వారిపై చట్ట పరిధి లో కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలుపడం అయినది. ఈ కార్యక్రమంలో పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్య సంరక్షణలో నర్సుల సేవలే కీలకపాత్ర



నర్సింగ్ సూపరింటెండెంట్స్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**మదనపల్లెక్రైం, మే 12 ప్రభాతవార్త :**
ప్రజల ఆరోగ్య సంరక్షణలో నర్సుల సేవలే కీలకపాత్ర అని మదనపల్లె ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ కోటేశ్వరీ అన్నారు. సోమవారం నర్సింగ్‌డే పురస్కరించుకుని వేడుకలు నిర్వహించారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మెడికల్ సూపరింటెండెంట్ మాట్లాడుతూ యుద్ధ సమయంలో క్షతగాత్రులకు నైటింగేల్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. నైటింగేల్ సేవలను గుర్తించి అమె జన్మదినం అయిన మే 12న అంతర్జాతీయ నర్సింగ్‌డేగా జరుపుకుంటున్నామన్నారు. రోగుల ఆరోగ్యం మెరుగుపరచటం కోసం నర్సులు నిరంతరం శ్రమించటం అభినందనీయమన్నారు. నర్సు వృతిలో వున్నవారి శ్రమను గుర్తించి ప్రోత్సహించటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఇలాంటి వేడుకల ద్వారా ఆరోగ్యకరమైన సమాజ స్థాపనకు నర్సుల ప్రాముఖ్యత ప్రపంచానికి తెలియజేవచ్చన్నారు. అనంతరం నర్సింగ్ సూపరింటెండెంట్స్ హేమలత, విజయ, నాగశ్రీలను సన్మానించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ అర్‌ఎంఒ డాక్టర్ కవిత, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాయచోటిలో EAPCET విద్యార్థులకు ఫేర్‌వెల్ డే సెలబ్రేషన్స్



**రాయచోటి అర్బన్, మే 12 ప్రభాతవార్త**
శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల, రాయచోటి వారు 2025 మే 12న EAPCET కోచింగ్ ప్రోగ్రాం పూర్తిచేసుకున్న విద్యార్థులకు ఫేర్‌వెల్ డే వేడుకను ఘనంగా నిర్వహించారు. సెమినార్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థుల ఆనందకరమైన క్షణాలకు వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ డైరెక్టర్ డా. ఎం. సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ డా. వి. బాలాజీ గారు మరియు అధ్యాపక వర్గ సభ్యులు హాజరై, విద్యార్థుల నిబద్ధతను ప్రశంసిస్తూ, రాబోయే EAPCET పరీక్షలో విజయం సాధించాలంటూ ప్రేరణాత్మక సందేశాలను అందించారు. విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ, ఉచిత కోచింగ్ సదుపాయానికి మరియు అధ్యాపకుల మార్గదర్శనానికి కృతజ్ఞతలు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, వినోదాత్మక కార్యక్రమాలు వేడుకలో ఆనందాన్ని మేళవించాయి. అంతిమంగా గ్రూప్ ఫోటోలు, అల్పాహారం, మరియు విద్యార్థుల విజయవంతమైన భవిష్యత్తు కోసం శుభాకాంక్షలతో కార్యక్రమమ్ ముగిసింది.

# వైభవపేతంగా మొలకల పూర్ణిమ తిరుణాల





**ఖాజీపేట, మే 12, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని సుంకేసుల గ్రామంలో శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం మొలకల పూర్ణిమ తిరుణాల మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఉదయం నుండి వీరాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తర్వాతగా రెండు ఎద్దుల పండ్లకు పరుగు పందెం నిర్వహించారు. రెండెద్దుల పరుగు పందెం విభాగంలో మొదటి బహుమతి ఇరగం రెడ్డి లక్ష్మీరెడ్డి రహమత్ ఖాన్ పల్లి, రెండవ బహుమతి నీలం సుబ్బరాయుడు చెర్లోపల్లి, మూడో బహుమతి హరి ఖాదర్ ఖాన్ కొట్టాలు, నాలుగో బహుమతి కళ్యాణ్ రూకవారి పల్లి గార్ల వృషభరాజములు గెలుపొందాయి. తదనంతరం న్యూ కేటగిరి విభాగంలో వృషభరాజములకు బండలాగుడు పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలు దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి రహమత్ ఖాన్ పల్లి, లక్ష్మీరెడ్డి గార్ల వృషభాలు రెండవ బహుమతి, పుచ్చకాయల శేషాద్రి చౌదరి మద్దిరాల ప్రకాశం జిల్లా, మూడవ గురిరెడ్డి కొండా సురేఖ పోతిరెడ్డి పల్లి, నాలుగవ బహుమతి వి.రామ్ చరణ్ దువ్వూరుకు చెందిన వృషభరాజములు కైవసం చేసుకున్నాయి. తిరుణాల సంధర్భంగా అల్పాహార విందును దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి ఏర్పాటు చేశారు. పోటీలో గెలుపొందిన వృషభరాజములకు బహుమతి ప్రదాతలు మరియు దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి బహుమతులను అందజేశారు. తిరుణాల ఆద్యంతము వైకాపా మండల కన్వీనర్ దుగ్గిరెడ్డి మురళీమోహన్ రెడ్డి, గజ్జల చెన్నకేశవ రెడ్డి, దుగ్గిరెడ్డి బసన్నగారి వెంకట సుబ్బారెడ్డి, మూలే శ్రీనాధ్ రెడ్డి, దుగ్గిరెడ్డి లింగారి రామాంజనేయులు రెడ్డి, దుగ్గిరెడ్డి సిద్దుగారి నాగేంద్రా రెడ్డి తదితరులు పర్యవేక్షించి విజయవంతం చేశారు.

# కీర్తిశేషులు నాగరాజు జ్ఞాపకార్థం మజ్జిగ వితరణ



**బద్వేల్ అర్బన్, మే 12, ప్రభాతవార్త**
కీర్తిశేషులు జొత్తుల నాగరాజు యాదవ్ వైకుంత సమారాధన పురస్కరించుకొని సోమవారం మధ్యాహ్నం మైదుకూరు రోడ్డు అన్న క్యాంటీన్ వద్ద ఉన్నటువంటి మంచినీటి చలివేంద్రం వద్ద ప్రజలకు మంచినీళ్లు, మరియు 400 మందికి పైగా మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని వారి కుటుంబ సభ్యులు జుత్తుల కళ్యాణ్ యాదవ్ సహకారంతో అందించారు. వాసవి క్లబ్ అధ్యక్షులు అనుమల శెట్టి సిద్దయ్య, మాజీ సెక్రటరీ పెసల సుధాకర్ డిబిఎఫ్ నాయకులు చిన్నయ్య చేతుల మీదుగా పలువురికి మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇందుకు సహకరించిన నాగరాజు కుటుంబ సభ్యులకు పలువురు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# బ్రహ్మోత్సవాల సందర్భంగా అన్నదానం



భక్తులకు అన్నదానం చేస్తున్న దాత రాము.

**చిట్వేలి, మే 12, ప్రభాతవార్త:**
ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మండల పరిధిలోని పలుచోట్ల అన్నదానం నిర్వహించారు. సోమవారం స్వామి వారి కళ్యాణం,పౌర్ణమి విశేషం కావడంతో చిట్వేలి రాపూరు ప్రధాన రహదారి జనసంద్రంగా మారింది. ప్రత్యేక బస్సు సర్వీసులను ఆర్టీసీ పెద్ద ఎత్తున నిర్వహించింది. దీనితోపాటు బైకులు,ఆటోలు, కార్లు, ట్రాక్టర్ల లో భక్తులు స్వామివారి సన్నిధికి తరలి వెళ్లారు. ఈ క్రమంలో తిమ్మాయిపాళెం క్రాస్ లక్ష్మీ నరసింహ స్వామి పాదాల వద్ద ఆలయ ధర్మకర్త కరణం వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో వెంకటరాజు పల్లి గ్రామానికి చెందిన రాము మరియు రాజుకుంట క్రాస్ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద స్థానిక సర్పంచ్ గుత్తి నరసింహులు పెద్ద ఎత్తున అన్నదానం చేపట్టారు. వేలాది మంది ప్రయాణికులు, స్థానిక ప్రజలు అన్నదాన వితనాలు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం మహోత్సవం





**బద్వేల్ అర్బన్ మే 12 ప్రభాతవార్త :**
బద్వేల్ పట్టణంలోని తెలుగు గంగ కాలనీలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణంలో వెలసిన శ్రీ మహాలక్ష్మి సమేత శ్రీ అనంతపద్మనాభ స్వామి దేవాలయం నందు సోమవారం పౌర్ణమి పురస్కరించమని సామూహిక శ్రీ రమాదేవి సహిత శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవం కార్యక్రమాన్ని ఆలయ పూజారి వెంకటేశ్వర స్వామి చార్యులు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు, పలువురు భక్తులు భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ దుస్తులు ధరించి శ్రీ రమాదేవి సహిత శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవంలో పాల్గొని స్వామివారికి కొబ్బరికాయ, కర్పూరం సమర్పించుకొని తమ భక్తిని చాటుకున్నారు, స్వామివారిని దర్శించుకున్న పలువురు భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం మహోత్సవం ప్రసాదాలను అందజేశారు, వైశాఖ మాసంలో పౌర్ణమి రోజు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవంలో పాల్గొనడం వలన వ్రతం చేపించడం వలన అనేక శుభ ఫలితాలు సిద్ధిస్తాయని ఆలయ పూజారి వెంకటేశ్వర చార్యులు స్వామివారి వ్రతం విశిష్టతను పలువురు భక్తులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# ప్రజల సమస్యలు సత్వరం పరిష్కరించండి

**సబ్ కలెక్టర్ నైదియా దేవి**



వేతనాలు పెంచాలని సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న గ్రామ సేవకుల సంఘం నాయకులు

**రాజంపేట అర్బన్, మే 12, ప్రభాతవార్త:**
రాజంపేట డివిజన్‌లో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చి పిటిషన్‌లు అందజేసే బాధితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాజంపేట సబ్ కలెక్టర్ వైఖోమ్ నైదియా దేవి ఆదేశించారు. సోమవారం పీజీఆర్‌ఓఎస్‌లో డివిజన్‌లోని వివిధ మండలాల నుంచి సమస్యలు పరిష్కరించాలని 24మంది బాధితులు సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. రెవెన్యూలో వెట్టిచాకిరి చేస్తున్న గ్రామ సేవకులకు వేతనం పెంచేలా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని సబ్ కలెక్టర్‌కు ఆ సంఘం నాయకులు సీఐటీయూ జిల్లా కార్యదర్శి రవికుమార్ వినతిపత్రం అందజేశారు. వివిధ సమస్యల పరిష్కారానికి సబ్ కలెక్టర్ ఆయా మండలాల తహసీల్దార్‌లకు ఆదేశాలు జారీ చేశారు.

# వీర జవాన్ మురళి నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన డిసిసి అధ్యక్షురాలు విజయ జ్యోతి



**కడప మే 12 ప్రభాతవార్త :**
కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి సోమవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తలతో కలిసి దేశ రక్షణలో ప్రాణాలు అర్పించిన వీర జవాన్ మురళి నాయక్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మురళినాయక్ తండ్రి శ్రీ రాం నాయక్, తల్లి జ్యోతి భాయిని ఓదార్చి, కష్టసమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. తరువాత, కాంగ్రెస్ నాయకులు మురళి నాయక్ సమాధిని సందర్శించి, పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం విజయ జ్యోతి మురళి నాయక్ కుటుంబానికి తన ఒక నెల పెన్షన్ మొత్తం 50,000/ నగదు సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ విజయ జ్యోతి, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీర సైనికులు ఎప్పటికీ మరచిపోలేనివారని, మురళి నాయక్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పులివెందుల, ప్రొద్దుటూరు, కమలాపురం అసెంబ్లీ సమన్వయకర్తలు ధృవకుమార్ రెడ్డి, ఇర్ఫాన్ భాష, అశోక్ కుమార్ రెడ్డి, పిసిసి డెలిగేట్ డాక్టర్ అన్వర్, డిసిసి ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్, డిసిసి ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పీర్, మైనార్టీ నగర అధ్యక్షులు ముబారక్ భాషా, హరి ప్రసాద్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డుపనులలో పైప్ లైన్ డ్యామేజ్



**బద్వేల్ అర్బన్, మే 12, ప్రభాతవార్త**
బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని తొట్టిగారిపల్లి దగ్గర నేషనల్ హైవే వారు రోడ్డుపనులు చేస్తున్న విషయం తెలిసిందే. కాగా రోడ్డు పనులలో భాగంగా మెయిన్ పైప్ లైన్ డ్యామేజ్ అయింది. మునిసిపల్ కమీషనర్ నరసింహ రెడ్డి మరియు మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ డ్యామేజ్ పరిశీలించి కంపెనీ ఇంజనీర్ లను మందలించి తక్షణమే మరమ్మత్తులు చేయాలని సూచించారు. డ్యామేజ్ అయిన పైప్ లైన్ మరమ్మత్తులు చేయుట కొరకు వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నందు మోటార్ లు ఆఫ్ చేయడం జరిగింది. వీలైనంత తొందరగా మరమ్మత్తులు పూర్తి చేయించి నీటిసరఫరా పునరుద్ధరిస్తామని తెలియజేశారు.

## లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న మోహన్ రెడ్డి



**సిద్ధవటం 12 మే ప్రభాతవార్త**
సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ జేఎంజె కాలేజీ సమీపాన వెలసిన శ్రీశ్రీశ్రీ పెంచల లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న టిడిపి మండల పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి , పెద్దపల్లి గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ ప్రతినిధి నాగం నరసింహారెడ్డి, వారు మాట్లాడుతూ జేఎంజె కాలేజీ సమీపాన వెలసిన శ్రీశ్రీ శ్రీ పెంచల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి కాయ కర్పూరం సమర్పించారని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జాజాల రవిశంకర్ గౌడ్ స్థానికులు ఆలయ పూజారులు పాల్గొన్నారు.

## కెజిబివి కాలేజీ నూతన భవన నిర్మాణం భూమి పూజ

**బ్రహ్మంగారిమఠం మే 12 ప్రభాతవార్త**
మండల పరిధిలోని యాదవ నగర్ సమీపంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నందు జూనియర్ కాలేజీ నూతన భవన నిర్మాణం కొరకై సోమవారం మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో కస్తూరిబా బాలికల జూనియర్ కాలేజీ నూతన నిర్మాణ కుకోటి 32 లక్షలు నిధులు మంజూరు అయినట్టు తెలియజేశారు. ఈ అమోంట్ ద్వారా రెండు క్లాస్ రూములు రెండు డార్మెంట్లు ల్యాబ్ మొదటి రెండవ సంవత్సర విద్యార్థినులకు 360 మందికి చదువుకునే అందుకు వీలుగా ఉంటుందన్నారు. ఆడపిల్లలకు చదివే ముఖ్యమని చదివే ఆస్తి అన్నారు. అలాగే మండలంలో ఎస్సీలకు గురుకుల పాఠశాల, నవోదయం స్కూల్ కొరకు స్థలం సేకరణ నిర్వహించడం జరిగింది. అలాగే శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠంలో కళ్యాణ మండపం తదితర అభివృద్ధి పనులు జరిగాయని. ఇంకా మెరుగైన పనులకు కలెక్టర్ తో మాట్లాడం జరిగిందన్నారు. నా సొంత మండలం అభివృద్ధి బాటలో నడవాలని నా ఆకాంక్ష అన్నారు. ఈ సందర్భంగా కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపల్ అనూష తన తోటి సిబ్బందితో కలిసి కస్తూర్బా పాఠశాలకు ఆవరణలో విద్యుత్ దీపాలు, సీసీ రోడ్స్, మినరల్ వాటర్, సిబ్బంది కొరతను ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఆయన సానుకూలంగా స్పందించి అప్పుడే అధికారులకు ఫోన్లో చేసి త్వరగా చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, పిఏ నిత్యానంద రాజు, డిఈ గురువిరెడ్డి, ఏ.ఈ ప్రసాద్, మైదుకూరు మార్కెట్ చైర్మన్ ఏపీ రవీంద్ర, మండల తెలుగుదేశం, నాయకులు ఎస్సార్ శ్రీనివాసరెడ్డి, పుట్ట ప్రభాకర్‌యాదవ్, కానాల మల్లికార్జునరెడ్డి, సాంబశివరెడ్డి, పూజ శివయ్య యాదవ్, మేకల సుధాకర్, బోలశీను, నరసింహగౌడ్, నాగయ్యయాదవ్ పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థులే కళాశాలకు పట్టుకొమ్మలు



**రాయచోటి అర్బన్, మే 12 ప్రభాతవార్త**
శ్రీ సాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, రాయచోటికు చెందిన EEE 2011-2015 బ్యాచ్ పూర్వ విద్యార్థులు కళాశాల పట్ల ఉన్న అభిమానాన్ని చాటుకుంటూ,"గెట్ టుగెదర్" కార్యక్రమాన్ని ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థిగా గడిపిన రోజుల జ్ఞాపకాలను పునఃస్మరించుకుంటూ, కళాశాల అభివృద్ధిలో తమ భాగస్వామ్యాన్ని చాటి చెప్పారు. ఈ సందర్భంగా డా. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ,"ఇది కేవలం నిర్మాణం మాత్రమే కాదు - ఇది కళాశాల పట్ల ఉన్న ప్రేమ, విశ్వాసానికి నిదర్శనం. ఇటువంటి కార్యక్రమాలు పాఠశాల-విద్యార్థుల మధ్య ఉన్న అనుబంధాన్ని బలపరుస్తాయి" అన్నారు. ప్రిన్సిపాల్ డా. బాలాజీ మాట్లాడుతూ, పూర్వ విద్యార్థుల కృషి కళాశాల వారసత్వాన్ని ప్రతిబింబించే చిరస్మరణీయ చిహ్నం. ఇది ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుంది" అన్నారు. అల్యూమిని అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఇది మొదటి మెట్టు మాత్రమే. భవిష్యత్తులో కళాశాల అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపడతాం" అని నమ్మకం వ్యక్తం చేశారు. SSITS కళాశాల పూర్వ విద్యార్థుల తోడ్పాటుతో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతూ, విద్యార్థి బంధానికి నిలిచే ఉత్తమ ఉదాహరణగా నిలుస్తోంది. ఈ వేడుకలో అసిస్టెంట్ డైరెక్టర్ డా. ఎం. సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా. వి. బాలాజీ, అధ్యాపకులు, మరియు పూర్వ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థి దశలో గడిపిన మధురమైన క్షణాలను వారు స్మరించుకుంటూ ఆనందం పంచుకున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

**ఎమ్మెల్యే షాజహాన్ భాష**



**మదనపల్లి మే 12 ప్రభాతవార్త**
పట్టణంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయునట్లు ఎమ్మెల్యే షాజహాన్ బాషా తెలిపారు. సోమవారం పట్టణంలోని గాంధీ పురం,కుమార్ పురం,నక్కలదిన్నె ప్రాంతాల్లో ఎమ్మెల్యే వార్డుబాట చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజలు ఎమ్మెల్యేకు పలు సమస్యలను విన్నవించారు. ముఖ్యంగా మూలుగు నీటి కాలువలు, రోడ్లు, శానిటేషన్ పై విన్నవించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు విన్నవించిన సమస్యలను సత్వరం పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ ప్రమీలను ఆదేశించారు . మురుగునీటి కాలుల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. వేసవిలో నీటి ఎద్దడి తల ఎత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు పిజీఆర్స్‌లో విన్నవించిన సమస్యలను గడువు లోపల పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలను తిప్పుకోకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమీల, మాజీ కౌన్సిలర్ రాధా, హజ్ రాష్ట్ర కమిటీ సభ్యులు పఠాన్ ఖాదర్ ఖాన్ నాయకులు వాసు, రంగస్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన



**మైదుకూరు, మే 12, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని వనిపెంట గ్రామంలో ప్రజలు, వాహనదారులకు గ్రామ సభ నిర్వహించి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించిన మైదుకూరు అర్బన్ సిఐ కె.రమణారెడ్డి, అంతేకాకుండా గ్రామాలలో ఏమైనా సమస్యలు ఉంటే ముందస్తుగా పోలీసుల దృష్టికి తీసుకు రావాలని గొడవలు లేకుండా ప్రశాంతమైన వాతావరణం లో జీవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ చిరంజీవి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోనేరు జీర్ణోదరణ పనులకు శ్రీకారం



**తంబళ్లపల్లె మే 12 ప్రభాతవార్త ః**
నియోజకవర్గ కేంద్రం నడిబొడ్డులోని పురాతన కోనేరు జీర్ణోద్ధరణ పనులకు సోమవారం ఉపాధి హామీ ఏపీవో అంజనప్ప శ్రీకారం చుట్టారు. రాష్ట్ర ప్రభుత్వం పురాతన చరిత్ర కలిగిన కోనేరుల మరమ్మత్తుల పనులకు పచ్చ జెండా ఊపడంతో ఉదయం టిడిపి నాయకుడు తులసిధర్ నాయుడు కోనేరు మరమ్మతు పనులకు పూజలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కోనేరుల మరమ్మత్తు పనులు తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంలో తంబళ్లపల్లె ఇన్చార్జి జయచంద్రారెడ్డి సూచనలతో ప్రారంభించడం శుభ సూచకమన్నారు. రాష్ట్రం కూటమిపాలనలో ప్రజా సంక్షేమంతో పాటు పారిశుద్ధం పురాతన చరిత్ర కలిగిన కోనేరుల మరమ్మతులు చేపట్టడం హర్షణీయమని కొనియాడారు. కోనేరు లో కంపచెట్ల తొలగింపు, కూడికతీత, మెట్లు మరమ్మతులు, చుట్టూ ఫెన్సింగ్, రాతి కట్టడం పనులు చేపట్టడం జరుగుతుందని ఏపీవో తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో ఈసీ మహేష్, మాజీ సర్పంచ్ శంకర, క్షేత్ర సహాయకులు రమేష్, బాలాజీ, సదాశివ, నరసింహులు సిబ్బంది పాల్గొన్నారు.

# తాళ్లపాకలో వైభవంగా శ్రీవారి కల్యాణం

**రాజంపేట అర్బన్, మే12 ప్రభాతవార్త**
పద కవితా పితామహుడు అన్నమాచార్యుని జయంతి వేడుకలు సోమవారం ఆయన జన్మస్థలి తాళ్లపాకలో వైభవంగా ప్రారంభమయ్యాయి. అన్నమయ్య ధ్యాన మందిరాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చెన్నకేశవ స్వామి ఆలయం ప్రాంగణంలో శ్రీవారి కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. టిటిడి వేద పండితులు శ్రీవారి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. గోవింద నామస్మరణ మధ్య మాంగల్య ధారణ కార్యక్రమం జరిగింది. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.

